క్లుప్తంగా

రేపు సర్వసభ్య సమావేశం

బిజినేపల్లి: తిమ్మాజిపేట మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఈ నెల 4న ఉదయం 10 గంటలకు సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీటీసీలు, అధికారులు హాజరుకావాలని కోరారు.

మంగనూర్‌లో ఆరోగ్య శిబిరం



బిజినేపల్లి: మండలంలోని మంగనూర్‌లో గురువారం వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లట్టుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి మేఘనారెడ్డి మాట్లాడుతూ వేసవిలో డీ హైడ్రేషన్ కాకుండా తరుచుగా నీరు తాగాలన్నారు. రైతులు, ఉపాధి కూలీలు పనులకు వెళ్లి తిరిగి 12 గంటల లోపు ఇంటికి చేరుకోవాలని, రానున్న రోజుల్లో మరింతగా ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందన్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిబ్బంది దివ్య, యాదగిరి, బాలమని, అనిత, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక తరగతుల నిర్వహణ

కల్వకుర్తి టౌన్: ఇంటర్‌లో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం బోర్డు ఆదేశాల మేరకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నామని కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మొక్కల రక్షణకు చర్యలు

తాడూరు: నర్సరీలలో మొక్కలను ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఏపీఓ చంద్రసిద్దార్థ అన్నారు. గురువారం మండల కేంద్రంతోపాటు పొల్మూరు, మేడిపూర్, ఎంగంపల్లి గ్రామాలలోని నర్సరీలను ఆయన పరిశీలించారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం మొక్కలకు నీటిని అందించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు ఉన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి



తాడూరు: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో ఉన్న ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని అల్లాపూర్, ఆకునెల్లికుదురు, ఇంద్రకల్ గ్రామాల్లో పనుల్లో పాల్గొన్న కూలీలతో కలిసి వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నాయకులు రాములు, వెంకటయ్య, పరశురాములు, శంకర్ తదితరులు ఉన్నారు.

ఉపాధి పనులపై నిర్లక్ష్యం చేయొద్దు

చారకొండ: గ్రామాల్లో ఉపాధి పనుల్లో కూలీలు, అధికారులు నిర్లక్ష్యం వహించొద్దని ఎంపీఓ లక్ష్మయ్య అన్నారు. మండలంలోని జూపల్లిలో ఉపాధి కూలీలు పనిచేసే ప్రదేశంలో ఉపాధి పనులను, మస్టర్‌లు పరిశీలించారు. సౌకర్యాలు ఏర్పాటుపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి అధికారులు, తదితరులు ఉన్నారు.

పెద్దకొత్తపల్లి: మారేడుమాందిన్నె గ్రామానికి చెందిన దస్తగిరి గురువారం ఉపాధి కూలీలకు చల్లటినీటిని సరఫరా చేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు, శేఖర్, వెంకటస్వామి, వెంకటయ్య, లాలి, చిట్టి, లక్ష్మి, దేవమ్మ పాల్గొన్నారు.

ప్రచార కార్యదర్శిగా పాషా

కల్వకుర్తిరూరల్: లయన్స్‌క్లబ్ ఆమనగల్ ప్రచార కార్యదర్శి ఎంఏ పాషా 15వసారి ఏకగ్రీవంగా గురువారం ఎన్నికయ్యారు. లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు కిషన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, జూలూరి రమేష్‌బాబు, డా దామోదర్‌రెడ్డిలతోపాటు పలువురు పాషాను అభినందించారు.

పంట పొలంలో చెలరేగిన మంటలు

పాన్‌గల్: రోజు రోజుకూ పెరుగుతున్న ఎండల తీవ్రతతో భూ వాతావరణం వేడెక్కింది. ఈ ప్రభావంతో గురువారం మండలంలోని కేతేపల్లి సమీపంలో గల ఊరబావి వద్ద నుంచి రత్నారెడ్డి దొడ్డి దాకా మంటలు చెలరేగాయి. అకస్మాత్తుగా చెలరేగిన మంటలు చుట్టుపక్కల వ్యాపించకుండా అంబేడ్కర్ యూత్ సభ్యులు స్పందించి వ్యవసాయ బోరు నీటితో మంటలను అదుపుచేశారు. సకాలంలో స్పందించి మంటలను అదుపు చేసి ప్రమాదాన్ని నివారించిన అంబేడ్కర్ యూత్ సభ్యులను గ్రామస్తులు అభినందించారు.

హరితహారం లక్ష్యం నెరవేరేనా?

కోడేరు: గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా హరితహారం కార్యక్రమాన్ని చేపట్టింది. అడవుల విస్తరణ కోసం, రోడ్ల వెంట మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా గ్రామాల్లో నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలు పెంచేందుకు ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్లింది. కాని అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వం లక్ష్యం నెరవేరడం లేదు. గతంలో నాటిన మొక్కలు సంరక్షించడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు శ్రద్ధ చూపడం లేదు. దీంతో ప్రజాధనం వృథా అవుతోందని పలువురు గ్రామీణ ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వం ఆశయం బాగానే ఉన్నా ఆచరణలో అమలు కావడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. మొక్కలకు నీరు పోయకపోవడంతో మొక్కలు ఎండి ట్రీగార్డులు మాత్రమే కనిపిస్తున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలు పొలం గట్లపై నాటిన మొక్కలు పూర్తిగా ఎండిపోయి నిరుపయోగంగా మారాయి. ఈ ఏడాది అయినా మొక్కలు నాటి సంరక్షించాలని పలువురు కోరుతున్నారు.

మొక్కల వివరాలు..

మండలంలో ప్రస్తుతం 22 గ్రామ పంచాయతీలో నర్సరీలు ఏర్పాటు చేశారు. ఎర్రన్నబావితండా, గుడ్యావాల్యానాయక్‌తండా, రేకులపల్లి, తాగూర్‌తండా 6వేలు, ముత్తిరెడ్డిపల్లి 7200, బావాయిపల్లిలో 7800, జనుంపల్లి, నాగులపల్లితండా, నార్యానాయక్‌తండా 8వేలు, బాడిగదిన్నే, కొండ్రావుపల్లి, నాగులపల్లి, పస్పుల, సింగాయిపల్లి, తీగలపల్లి గ్రామాల్లో 9వేలు, మాచుపల్లి, మైలారం, రాజాపూర్, తుర్కదిన్నే, ఎత్తంలో 10 వేలు, కోడేరు, నర్సాయిపల్లిలో 12వేల మొక్కలను పెంచుతున్నారు.



కోడేరులో నర్సరీలో పెంచుతున్న హరితహారం మొక్కలు

మొక్కలను సంరక్షించాలి



ఎండాకాలంలో మొక్కలు ఎండిపోతున్నాయి. మొక్కలకు తరుచుగా నీరు పోసేవిధంగా చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే రోడ్ల వెంట నాటిన మొక్కలు ఎండిపోయాయి.

చంద్రబాబు, నాగులపల్లి

జాగ్రత్తలు తీసుకుంటున్నాం



హరితహారం పథకం కింద గతంలో నాటిన మొక్కలు ఎండిపోకుండ జాగ్రత్తలు తీసుకుంటున్నాం. అవసరమైన చోట వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నాం. సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇస్తున్నాం.

నాగరాజు, ఏపీఓ,

నాణ్యమైన సేవలు అందిస్తాం



ప్రారంభిస్తున్న బ్యాంకు మేనేజర్ శౌర్య

మన్ననూర్: ఎస్‌బీఐ ఖాతాదారులకు నాణ్యమైన సేవలు అందిస్తామని మేనేజర్ శౌర్య అన్నారు. భారతీయ స్టేట్ బ్యాంకు వినియోగదారుల కోసం శ్రీశైలం–హైదరాబాద్ ప్రధాన రహదారి మన్ననూర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సేవా కేంద్రాన్ని ఆ శాఖ మేనేజర్ గురువారం ప్రారంభించారు. నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ముమ్మరంగా బీజేపీ ఇంటింటి ప్రచారం



చంద్రకల్‌లో మహిళలతో కోలాటం వేస్తున్న బీజేపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్



తెలకపల్లిలో ప్రచారం చేస్తున్న సుధాకర్‌రెడ్డి

తెలకపల్లి: నాగర్‌కర్నూల బీజేపి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్‌ప్రసాద్‌కు మద్దతుగా గురువారం ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కొత్తపల్లి రవికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో ఓటర్లను కలిసి బీజేపీ అభ్యర్థిని ఆశీర్వదించాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కొత్తపల్లి రవికుమార్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుండూరు రాములు, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గోపస్ చందు, బూత్ అధ్యక్షుడు భాషమోని శివ, ఆజాద్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని 12వ వార్డులో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్ గంగాధరాచారి ఆధ్వర్యంలో బీజేపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్‌కు మద్దతుగా ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో గంగాధర్, రాజుసాగర్, శ్రీకాంత్, బాలకృష్ణ, గణేష్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌రావు ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ బీజేపీ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్‌ప్రసాద్ గురువారం మండలంలోని చంద్రకల్, ముష్టిపల్లి, మర్రికల్, పెద్దకార్పాముల, పెద్దకొత్తపల్లి, దేవల్‌తిరుమలాపూర్, కల్వకోల్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంద్రకల్ గ్రామంలో భరత్‌ప్రసాద్ మహిళలతో కలిసి కోలాటం వేశారు. నాయకులు జలాల్‌శివుడు, విజ్ఞేశ్వర్‌రెడ్డి, గోలి వెంకటయ్య, తమ్మటం శేకర్‌గౌడ్, మేకల శివ, కడ్తాల కృష్ణయ్య, కురుమయాదవ్, ప్రవీణ్‌యాదవ్, ఇంద్రకంటి శేకర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మన్ననూర్: అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్, ప్రశాంతినగర్ గ్రామాలలో బీజేపీ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జిల్లా నాయకులు పులిజాల శేఖర్, వెలిజాల శ్రీను, పెర్ముల ప్రసాద్, బాలకృష్ణ, శాంతికుమార్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

లింగాల: మండలంలోని శాయిన్‌పేట బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. వెంకట్‌సెట్టి, మండల నాయకులు సలేశ్వరం, నవీన్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్: బీజేపీ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్‌ప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని బీజేపీ అభ్యర్థి ఎలక్షన్ ఏజెంట్ జక్కా రఘునందన్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక బీజేపీ పార్లమెంటరీ ఎన్నికల కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బీజేపీతోనే సాధ్యమన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొళ్ల శివ, గూట విజయ్ పాల్గొన్నారు .

బిజినేపల్లి: తిమ్మాజిపేట మండంలోని గొరిట, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో నాగర్‌కర్నూల్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ దిలీపాచారి ఇంటింటి ప్రచారం చేశారు. జెట్టి వెంకటేష్, నాగేంద్రగౌడు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

వంగూరు: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గురువారం కేంద్రమంత్రి మురగన్ సమక్షంలో బీజేపీలో చేరారు. మండలంలోని డిండిచింతపల్లి, పోల్కంపల్లి, జాజాల, చౌదర్‌పల్లి, వంగూరు, గాజర గ్రామాల నాయకులు పార్టీ కండువా కప్పుకున్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి



తిప్పాపూర్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

ఉప్పునుంతల: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని పెనిమిళ్ల, తిప్పాపూర్ లతో పాటు పలు గ్రామాల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి మద్దతుగా ఆయన రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్ర అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకుల మోసపూరిత మాటలు నమ్మొద్దన్నారు. రాష్ట్ర నాయకుడు డాక్టర్ మోపతయ్య, జెడ్పీటీసీ అనంతప్రతాప్‌రెడ్డి, నాయకులు అనంతరెడ్డి, తిప్పర్తి నర్సింహ్మారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, లక్ష్మీనారాయణ, నర్సింహ్మారావు, గోవర్ధన్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

చారకొండ: మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ గౌడ్, మండల అధ్యక్షుడు బాల్‌రాంగౌడ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఎంపీటీసీ లక్ష్మణ్, నాయకులు వెంకటయ్య గౌడ్, అంజయ్య, గణేష్, లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

వెల్దండ: మండలంలోని పెద్దాపూర్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీసింగ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు మోతిలాల్‌నాయక్, సింగల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, నాయకులు పర్వత్‌రెడ్డి, చారకొండ వెంకటేష్, రామస్వామి, పోలేరాజు, రమేష్‌నాయక్ ఉన్నారు.

కల్వకుర్తిరూరల్: మండలంలోని మార్చాలలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి మల్లురవిని ఆశీర్వదించాలని అభ్యర్థించారు. అశోక్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, వెంకటయ్య, జలాల్, రామచంద్రయ్య, నాయకులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ



కొల్లాపూర్: పట్టణంలో పోతుల రాధాకృష్ణ(70) గురువారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

పెద్దకొత్తపల్లి: పెద్దకార్పాముల గ్రామానికి చెందిన ఈశ్వరమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. కౌండిన్య దళ కమిటీ సభ్యులు బాధిత కుటుంబసభ్యులకు రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కౌండిన్య దళ సంఘం సభ్యుడు భరత్‌గౌడ్, రవీంధర్‌గౌడ్, చంద్రశేఖర్‌గౌడ్, సత్యంగౌడ్, శ్రీనుగౌడ్, లింగస్వామిగౌడ్ ఉన్నారు. పాల్గొన్నారు.

వెల్దండ: మండలంలోని దుబ్బతండాలో రామావత్ లక్ష్మణ్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న బీజేపీ కన్వీనర్ శేఖర్‌రెడ్డి బాధితుడిని పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచారి, నాయకులు జంగయ్యయాదవ్, మోహన్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, పెద్దయ్య, శ్రీరామ్, సతీష్, మోహన్ తదితరులు ఉన్నారు.

మామిడి చెట్లు ధ్వంసం

పెంట్లవెల్లి: మండలంలోని మాధవస్వామినగర్‌లో రైతు మునిస్వామికి సంబంధించిన 15 మామిడిచెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికివేశారు. దాదాపు రూ.2 లక్షల ఆస్తినష్టం జరిగిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. గురువారం రైతు పోలీసుస్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.

పెద్దకొత్తపల్లి: బాచారం గ్రామానికి చెందిన రైతు తాళ్ల ఈశ్వరయ్యకు సంబంధించిన ఆరు మామిడి చెట్లు, మూడు జామచెట్లు, ఒక నేరేడు చెట్లను నరికివేశారు. అదే గ్రామానికి చెందిన శ్రీనివాసులుపై అనుమానం వ్యక్తం చేస్తూ బాధితుడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సతీష్ తెలిపారు.

బాలిక అదృశ్యంపై కేసు నమోదు

అమ్రాబాద్: అమ్రాబాద్ మండలంలోని ఓ గ్రామానికి బాలిక అదృశ్యమైన ఘటనపై గురువారం కేసు నమోదైంది. ఎస్ఐ రమేష్ వివరాల ప్రకారం మండలంలోని ఓ గ్రామానికి చెందిన ప్రథమ సంవత్సరం పూర్తి చేసిన బాలిక గురువారం తెల్లవారుజామున ఇంటి నుంచి వెళ్లింది. బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ తెలువలేదు. దీంతో బాలిక తల్లిదండ్రులు జోగురమేష్ అనే యువకుడిపై అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములవుదాం



నాగర్‌కర్నూల్: ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములవుదామని ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లురవి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని ఆర్యవైశ్యులను కోరారు. బీజేపీ మత విద్వేషాలు రెచ్చగొడుతోందన్నారు. సమావేశంలో ఆర్యవైశ్యులు ఉన్నారు.

గ్యారంటీ పథకాలతో మోసం



ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మర్రి జనార్దన్‌రెడ్డి



ప్రచారం చేస్తున్న నాగం శశిధర్‌రెడ్డి

బిజినేపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలతో ప్రజలను మోసం చేస్తోందని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని లింగసానిపల్లి, వసంతపూర్ గ్రామాల్లో నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుబంధు, రుణమాఫీ చేస్తామని రైతులను మోసం ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఆడబిడ్డల పెళ్లికి తులం బంగారం ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి, విద్యుత్ కోతలు అధికం అయ్యాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్ఎస్పీని ఆశీర్వదించండి..

కొల్లాపూర్: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను ఆశీర్వదించాలని ఆపార్టీ నాయకులు కారంగి బ్రహ్మయ్య కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో నాయకులు విష్ణుతేజ, రాము తదితరులున్నారు.

తెలకపల్లి: మండల కేంద్రంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకుడు నాగం శశిధర్‌రెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. గౌరెడ్డిపల్లిలో నాయకులు బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన పథకాలు వివరించారు. అర్జుంరవి, ఎంపీటీసీ రమేష్, శ్రీను, సుభాష్, లక్ష్మణ్, చందు, పరమేష్ పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం



కుడికిల్లలో సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

కొల్లాపూర్ రూరల్: హామీల అమలులో కాంగ్రెస్ విఫలం అయ్యిందని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కుడికిల్ల, నార్లాపూర్, మొలచింతలపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుబీమా, రైతుబంధు, తులం బంగారం ఇస్తామన్న హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. మాజీ సీఎం కేసీఆర్‌ను ప్రచారం చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. అనంతరం కుడికిల్ల, నార్లాపూర్ గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల దగ్గరకు వెళ్లి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ అంజనేయులు గౌడ్, ఎంపీటీసీ బిచ్చయ్య, వెంకటేశ్వరావు, లక్ష్మణ్ రావు, బంగారయ్య, భాస్కర్ రావు, గురువయ్య, శ్రీనివాసులు, కృష్ణయ్య, చెన్నయ్య, శేఖర్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు కీలకం



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్

కల్వకుర్తి టౌన్: ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు కీలకమని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని బస్టాండ్ వద్ద మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటరు అవగాహన స్వీప్ సదస్సులో పాల్గొని మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ప్రతిఒక్కరు స్వేచ్ఛాయుతంగా వారి ఓటుహక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, మెప్మా రిసోర్స్ సర్సన్‌లు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

అచ్చంపేట రూరల్: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందని మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయం నుంచి భారీ ర్యాలీగా అంబేడ్కర్ చౌరస్తాకు చేరుకున్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అవగాహన కల్పించారు. మున్సిపల్ సిబ్బంది తబ్రేస్‌ఖాన్, తిర్పతయ్య, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆయిల్‌పాం సాగుపై రైతుల ఆసక్తి



చంద్రకల్‌లో సాగుచేసిన ఆయిల్‌పాం తోట

పెద్దకొత్తపల్లి: మారుతున్న కాలంతోపాటు రైతులు వివిధ రకాల కొత్త పంటలపై ఆసక్తి చూపుతున్నారు. మండలంలో ఆయిల్‌పాం పంటల సాగును చేపడుతున్నారు. గతంలో మామిడి, జామ పండ్ల తోటలను సాగు చేసేవారు. ఈ పంటలతో ఆదాయం రాకపోవడంతో నూనె గింజల పంట అయిన ఆయిల్‌పాం సాగుపై రైతులు మొగ్గు చూపుతున్నారు. మండలంలో 50 ఎకరాలలో ఆయిల్‌పాం సాగును చేపట్టారు. ప్రభుత్వం వంట నూనెను దిగుమతి చేసుకోకుండా రైతులు పండించి ఆయిల్‌పాం ద్వారానే ఆయిల్‌ను సరఫరా చేసేందుకు ప్రోత్సహిస్తోంది. 90 శాతం సబ్సిడీపై ఆయిల్‌పాం వేసుకున్న రైతులకు మొక్కలు, డ్రిప్ సౌకర్యం కల్పిస్తూ రైతులను ప్రోత్సాహిస్తోంది. మండలంలోని చంద్రకల్ గ్రామానికి చెందిన రైతు, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్‌రావు, రవీందర్‌రావులు 20 ఎకరాలలో ఆయిల్‌పాం తోటను సాగు చేస్తున్నారు. ప్రస్తుతం మొక్కలు రెండు సంవత్సరాలు దాటి మూడో సంవత్సరానికి చేరుకున్నాయి. రవీందర్‌రావు గతంలో అరటి, బొప్పాయి, పసుపు, అల్లం వంటి పంటలను సాగుచేసేవారు. ప్రస్తుతం మామిడి చెట్ల స్థానంలో ఆయిల్‌పాం సాగును చేపట్టారు. ఆయిల్‌ఫాం తోట మధ్యలో అంతరపంటగా మిరపసాగు చేపట్టి లాభాలు పొందుతున్నారు.

నియోజకవర్గంలో సాగు వివరాలు ఇలా..

కోడేరు మండలం 335 ఎకరాలు 103 మంది రైతులు సాగు చేస్తున్నారు. కొల్లాపూర్ 61 మంది 173 ఎకరాలలో ఆయిల్‌ఫాం సాగులో ఉన్నది. పెద్దకొత్తపల్లి మండలం 206 ఎకరాలలో 53 మంది, పెంట్లవెల్లిలో 83 ఎకరాలు 29 మంది రైతులు సాగు చేస్తున్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో 795 ఎకరాలలో 246 మంది రైతులు ఆయిల్‌ఫాం సాగు చేస్తున్నారు.

10 ఎకరాలలో సాగు చేస్తున్నా..



మొత్తం 10 ఎకరాలలో ఆయిల్‌పాం సాగు చేస్తున్నా. అధికారుల ప్రోత్సాహంతో మూడు సంవత్సరాల నుంచి తోటను కాపాడుతున్నా. ఐదేళ్లకు ఆయిల్‌పాం చెట్లు కాపుకు వస్తాయి. అంతరపంటను కూడా వేసుకొని లాభాలు పొందవచ్చు. ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వడం సంతోషకరం.

– రవీందర్‌రావు, రైతు చంద్రకల్

కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర



కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న మహిళా సంఘం సభ్యులు

పాన్‌గల్: రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ నాయకులు, మహిళా సమాఖ్య సభ్యులు అన్నారు. గురువారం మండలంలోని చిక్కేపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాస్కర్‌యాదవ్, ముంత రాములుయాదవ్, వేమన్న, కుర్మయ్య, నర్సింహ, గ్రామ మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.